
# ఆందోళన బాటలో ఓఆర్ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులు

ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఫిబ్రవరి 11 :
అమరావతి రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కంచికచర్ల మండల తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులు భారీగా బైఠాయించి కొలది సేపు ధర్నా నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నాలుగు రెట్లు న్యాయసమతమైన నష్టపరిహారం అంద

చేయాలని, ఓఆర్ఆర్ వెడల్పు 70 మీటర్లకు కుదించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి వోఆర్ఆర్ ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని, అనవసరంగా సారవంతమైన విలువైన భూములు దుర్వినియోగం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓ ఆర్ ఆర్ లో కోల్పోతున్న భూములు సి ఆర్ డి ఏ, అమరావతి జోన్ పరిధిలో ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని పొటెన్షియల్ ఏరియాగా గుర్తించాలని, మునుముందు భారీ వ్యాపార లావాదేవీలకు అనువైనవిగా గుర్తించి తమ భూములకు ఇప్పుడున్న బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నాలుగు రెట్లు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఓ ఆర్ ఆర్ అలైన్మెంట్ వెడల్పు పునః పరిశీలించి 140 మీటర్ల నుంచి 70 మీటర్లకు కుదించాలని, సమీప డోర్ నెంబర్లలో నమోదైన విలువల ఆధారంగా భూముల ధరలు నిర్ణయించాలని, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం తో పాటు అమరావతి రాజధాని ప్రాంతంలో ఓఆర్ఆర్ రైతులకు ప్లాట్లు కేటాయించాలని, ఓ ఆర్ ఆర్ లో పోతున్న భూములపై ఉన్న రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించని పక్షంలో ప్రభుత్వం ఓ ఆర్ ఆర్ భూ సేకరణ నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని, అందుకు తగిన విధంగా రైతులు కార్యాచరణలో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిశీలించి తమకు సమ్మతమైన నష్టపరిహారం అందచేయాలని కోరుతూ కంచికచర్ల డిప్యూటీ తాహసిల్దార్ వి. మానసకు రైతులు ఈమేరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కోట కళ్యాణ్, కంచికచర్లవీరులపాడు రైతులు గంగిరెడ్డి రంగారావు, నన్నపనేనినరసింహారావు, అల్లడి కోటేశ్వరరావు, బుడ్డి వీర వరప్రసాద్, నన్నపనేని భాస్కరరావు, టి. జ్ఞాన రెడ్డి, బోజడ్ల శ్రీనివాసరావు, బుడ్డి సూర్య ప్రకాష్, కపలవాయి సుబ్బారావు కపలవాయి సుబ్బారావు సూర్యదేవర రమ, తేళ్ల శ్రీనివాసరావు, వెలగా శ్రీనివాసరావు, రఘురామయ్య, జూలూరి విశ్వనాథం, సూర్యదేవర





వెంకట్రావు, చెన్నుపాటి కృష్ణ, చంద్రం, జొన్నలగడ్డ వీరబాబు, సాయిరాం, కాపా శ్రీనివాసరావు, రామిశెట్టి జానకిరామయ్య, గొర్రెపాటి మారేశ్వరరావు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు దూరంగా ఉండండి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఫిబ్రవరి 11:
దేశాన్ని ప్రేమించే వారైతే డ్రగ్స్ మత్తుకు దూరంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాదుపిలు పుని చ్చారు .మైలవరం పట్టణంలో డ్రగ్స్ పైదండయా తకార్యక్రమంలో విజయవాడ సీపీ ఎస్.వి రాజశేఖరబాబు, ఐపీఎస్, పోలీసు అధికారులతో పాటు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం పాల్గొన్నారు. విద్యార్థులు, ప్రజలు డ్రగ్స్కు వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రతిజ్ఞ చేశారు. సైకిల్ ను తొక్కి ర్యాలీలో పాల్గొన్నారు.డ్రగ్స్ వద్దు బ్రో.. సైకిల్ తొక్కు బ్రో సిగరెట్టు– రోగానికి మొదటి మెట్టు గుట్కా నరకానికి దగ్గరి దారి గంజాయి శ్మశానంలో చోటు ఖరారుడ్రగ్స్ ఆ మూడింటికీ మించి అంటూ నినదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి, యువకుడు తన కుటుంబానికి, ఈదేశానికిఉపయోగపడాలన్నది కూటమి ప్రభుత్వ ఆకాంక్ష గంజాయి డ్రగ్స్ బారిన పడితే ఏదో ఒకరోజు పట్టుబడక తప్పదు. ఎన్డీపీఎస్ యాక్టు కింద అరెస్టయితే వారి జీవితంపై పిడుగు పడ్డట్లే..కనీసం పదేళ్ల జైలు శిక్ష పడుతుంది. జీవితంలో కీలక సమయం కోల్పోతారు.
డ్రగ్స్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు యువత, విద్యార్థుల జీవితాలను చిత్తు చేస్తున్నాయి. ఎన్నో దుష్పరిణామాలకు కారణమవుతున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం లేకుండా చేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకుంటే చేజేతులా జీవితాన్ని నాశనం చేసుకున్నట్లే. మీరు తీసుకునే డ్రగ్స్ మీకు, మీ కుటుంబానికే కాదు సమాజానికి,దేశానికీనష్టమే.డ్రగ్స్కు దూరంగా.లక్ష్య సాధనకు దగ్గరగా ఉండాలన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఏపీ గంజాయి ఉత్పత్తి కేంద్రంగా, డ్రగ్స్ దిగుమతికి చిరునామాగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి సాగు గణనీయంగా తగ్గిందన్నారు.స్నేహితులు, తెలిసినవారు ఒత్తిడి చేశారనో,.తల్లిదండ్రులు కూడా పిల్లల్ని నిరంతరం గమనిస్తూ ఉండాలి. వారి ప్రవర్తనలో తేడా కనిపిస్తే తల్లితండ్రులు వెంటనే అప్రమత్తం కావాలి. తక్షణమే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి దురలవాట్లను మాన్పించాలి.అని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జిఅక్కలరామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏకూటమినేతలు, తదితరులు పాల్గొన్నారు.



## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఫిబ్రవరి 11:సిద్ధాంతకర్త ఏకాత్మా మానవతావాదం అంత్యోదయను ప్రవచించిన భారతీయ జనసంఘ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ108 వ వర్ధంతి సందర్భంగా నందిగామ పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు ఆయనకు ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు. ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి తొర్లికొండ సీతారామయ్య. జిల్లా కార్యదర్శి పోరుగంటి నరసింహారావు. బండారు కేదార్నాథ్ శర్మ. పులిపాటి లక్ష్మణరావు. చిరుమామిళ్ల శ్రీనివాసరావు. తులసి కృష్ణ. ఎర్ర గొర్ల లక్ష్మణ్. దీవి రామాచారి. రజియా బేగం. డాక్టర్ సత్యనారాయణ. కేతేపల్లి ప్రసాదు. రామ్మోహన్ రావు. అన్నవరపు రమణ. ఇరుకుల్ల రాజు. గాంధీ. నరసింహారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు





## హైదర్ నగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధి


**ఐదేళ్ల ప్రగతి నివేదిక (2021-2026) డివిజన్ ప్రజలకు, స్థానిక నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసిన నర్నే శ్రీనివాసరావు**



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 11
గడిచిన ఐదేళ్లు (ఫిబ్రవరి 2021 – ఫిబ్రవరి 2026) మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, హైదర్‌నగర్ డివిజన్‌ను ఒక ఆదర్శవంతమైన కాలనీగా మార్చడానికి నేను చేసిన నిరంతర కృషికి గుర్తుగా నిలుస్తాయి. కార్పొరేటర్‌గా ప్రజల ఆశయాలను నిజం చేయడానికి, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో నేను తీసుకున్న చర్యలు ఇక్కడ పొందుపరుస్తున్నాను.
1. రోడ్లు మరియు మౌలిక సదుపాయాల కల్పన:
సీసీ రోడ్లు & తారు రోడ్లు: డివిజన్‌లోని అన్ని ప్రధాన కాలనీలలో పాడైపోయిన రోడ్లను గుర్తించి, కొత్తగా సీసీ రోడ్లు తారు రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది.
డ్రైనేజీ వ్యవస్థ: నిత్యం ఇబ్బంది పెడుతున్న పాత డ్రైనేజీ పైప్‌లైన్లను తొలగించి, వెడల్పైన డ్రైనేజీలు , బాక్స్ డ్రైన్లను ఏర్పాటు చేశాము. దీనివల్ల వర్షాకాలంలో ముంపు సమస్య చాలా వరకు తగ్గింది.
2. పారిశుధ్యం, పర్యావరణం చెత్తరహిత డివిజన్: 'స్వచ్ఛ సర్వేక్షణ్' లో భాగంగా ఇంటింటికీ చెత్త సేకరణను బలోపేతం చేశాం. ప్లాస్టిక్ రహిత డివిజన్‌గా మార్చడానికి అవగాహన సదస్సులు నిర్వహించాం.పార్క్ అభివృద్ధి: స్థానిక పార్కులను (ఘుతీఎం) ఆధునీకరించి, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్ములు, పిల్లల కోసం ఆటస్థలాలు ఏర్పాటు చేసి కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాం.3. తాగునీరు విద్యుదీకరణ:మిషన్ భగీరథ: ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా వాటర్ పైప్‌లైన్ల పనులను పర్యవేక్షించాను.
స్ట్రీట్ లైట్లు: చీకటిగా ఉన్న వీధులను గుర్తించి, అత్యంత నాణ్యమైన ఎల్ఈడీ (ాజుణ) స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేశాము.4. అత్యవసర సేవలపై దృష్టి:కోవిడ్ కాలంలో సేవలు: కరోనా మహమ్మారి సమయంలో మాస్కులు, శానిటైజర్లు, రేషన్ పంపిణీ శానిటేషన్ పనులను స్వయంగా పర్యవేక్షించాను.వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలు: ఎప్పటికప్పుడు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచాను.5. సామాజిక సంక్షేమం & ప్రజలతో మమేకం:కల్యాణ లక్ష్మి & ఇతర పథకాలు: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్లను అర్హులైన వారికి వేగంగా అందేలా చూశాను.ప్రజా దర్బార్: రోజూ ఉదయం ప్రజల సమస్యలను నేరుగా వింటూ, వాటి పరిష్కారానికి +ఎవీజ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకున్నాను.ముగింపు:ఈ ఐదేళ్లలో నాకు అండగా నిలిచి, నన్ను ప్రోత్సహించిన డివిజన్ ప్రజలందరికీ, నా వెన్నంటి ఉండి పనులు చేయించిన నాయకత్వానికి మరియు క్షేత్రస్థాయిలో కష్టపడిన +ఎవీజ సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ, మీ ఆశీస్సులతో మరిన్ని సేవలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను.

## మిస్ గ్రాండ్ తెలంగాణ రన్నరపుగా యశస్విని..





ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 11
శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కూకట్ పల్లి విద్యార్థిని యశస్విని మిస్ గ్రాండ్ తెలంగాణ 2026 అందాల పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి నగర ఖ్యాతిని చాటారు. ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డీన్ శంకర్రావు, ఏజీఎం రవికుమార్ ఆమెను ఘనంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడలు ,సాంస్కృతిక రంగాలలో విద్యార్థులు రాణించేలా యాజమాన్యం ప్రోత్సహిస్తుందని వారు తెలిపారు. యశస్విని ప్రతిభ పై ప్రిన్సిపల్ సుధారాణి, ఏం తిరుమలేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## వాహనాల విస్తృత తనిఖీలు

**హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన**





ఐ ఎన్ బి టైమ్స్ ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11:
ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు ఆదేశాలు మేరకు ట్రాఫిక్ డీసీపీ షరీనా బేగం,ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు పర్యవేక్షణలో ట్రాఫిక్, సివిల్ పోలీసులు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీలు చేస్తూ జరిమానాలు విధిస్తున్నారు. అలాగే ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాలను ఆర్టీవో అధికారులతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా రోడ్డుపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ డివిజన్ ఏసీపీ దుర్గారావు, ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, ఆర్ ఐ కృష్ణ, ఆర్ ఎస్ ఐ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు

## జేఎన్ టీయూ హెచ్ లో ఎంట్రప్రెన్యూర్ షిప్ & కెరీర్ అవగాహన కార్యక్రమం



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి, 11
జేఎన్టీయూహెచ్ డైరెక్టరేట్ ఆఫ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ & స్టార్టప్స్ ఆధ్వర్యంలో "ఎంట్రప్రెన్యూర్‌షిప్ & కెరీర్ డెవలప్‌మెంట్ అవగాహన కార్యక్రమం" బుధవారం గోల్డెన్ జూబ్లీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ విద్యార్థులు, యువ ప్రొఫెషనల్స్, స్టార్టప్ ఆసక్తిగలవారు మొత్తం 200 మంది వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.ప్రముఖ ఎవీజు ప్రొఫెషనల్స్ (Small and Medium Entrepreneurs) శిక్షణ అందించిన ఈ కార్యక్రమంలో కెరీర్ అభివృద్ధి మార్గాలు, ఎంట్రప్రెన్యూర్‌షిప్ పునాదులు, స్టార్టప్ ఆర్థిక అంశాలు, వ్యాపార ఆలోచనలను అమలులోకి తీసుకురావడం, ఎవీజు ఎంట్రప్రెన్యూర్లు ఎదుర్కొనే సవాళ్లు, అవకాశాలు మరియు వాటి పరిష్కారాలపై నిపుణులు విలువైన సూచనలు అందించారు. కార్యక్రమంలో భాగంగా:"కెరియర్ డెవలప్మెంట్ " పై పి. సుధాకర్ విశ్లేషణాత్మక సెషన్ నిర్వహించారు. Building Bankable Businesses పై ఎం.డి. సందీప్ వ్యాపారాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి అవసరమైన కీలక అంశాలను వి

